నమ్మక ద్రోహులపై
పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల వెల్లువ

అది చేస్తాం.. ఇది చేస్తాం.. అంటూ, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఏవేవో హామీలిచ్చిన కాంగ్రెస్ పెద్దలు, గద్దెనెక్కాక అవన్నీ గాలికొదిలేసి, నమ్మక ద్రోహులుగా మిగిలారని బీఆర్ఎస్ నాయకులు భగ్గుమన్నారు. నమ్మక ద్రోహులుగా ముద్ర వేసుకున్న సీఎం రేవంత్‌రెడ్డిపై, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో మంగళవారం ఫిర్యాదులు చేశారు.

– 'నమస్తే' నెట్‌వర్క్, ఏప్రిల్ 1


అశ్వాపురం : ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బూర్గంపహాడ్ : పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పినపాక : ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆళ్లపల్లి : ఎస్సై రతీష్‌కి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

టేకులపల్లి: ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ములకలపల్లిలో..

దుమ్ముగూడెం : ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దమ్మపేటలో..

గిరిజన సంప్రదాయాలు చాటిచెప్పేందుకే మ్యూజియం
కలెక్టర్ జితేష్ వి పాటిల్

మ్యూజియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

భద్రాచలం, ఏప్రిల్ 1: ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచానికి చాటి చెప్పేందుకే భద్రాచలంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజుతో కలిసి ఆయన మ్యూజియం ఏర్పాట్లను పరిశీలించారు. గిరిజనుల ఆచార, వ్యవహారాలు, సంప్రదాయాలకు సంబంధించిన కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీతారాముల కల్యాణం వీక్షించేందుకు వచ్చే భక్తులు, పర్యాటకులు గిరిజన మ్యూజియంను సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ట్రైబల్ మ్యూజియం టూరిజం స్పాట్‌గా మారిందని, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని, ఈ మ్యూజియంలో కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలతో పాటు గిరిజన వంటకాలను సైతం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు వెండి కలశాలు బహూకరణ

కలశాలను ఆలయ అధికారులకు అందిస్తున్న భక్తులు

భద్రాచలం, ఏప్రిల్ 1: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారికి హైదరాబాద్ సైనిక్‌పురికి చెందిన భక్తులు శ్రీరామ శర్మ, సీతామహాలక్ష్మి, సుబ్రహ్మణ్యం, శిరీష దంపతులు రూ.14లక్షల విలువైన 9 వెండి కలశాలను మంగళవారం కానుకగా సమర్పించారు. వీటిని ఆలయ ఈవో రమాదేవి, అర్చకులకు అందజేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకోగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

మొండికుంట రామాలయంలో ఎన్నికల కార్యదర్శి పూజలు

ఎన్నికల కార్యదర్శి అశోక్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అశ్వాపురం, ఏప్రిల్ 1: మొండికుంటలోని సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి మేకల అశోక్‌కుమార్ సతీసమేతంగా మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి ఆలయ వివరాలను ఆయనకు తెలిపారు. కాసరబాద శ్రీను, కొల్లు మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, పాటి మన్మథరెడ్డి, రామగిరి భాస్కర్, భిక్షంరెడ్డి, రణబోతుల రామిరెడ్డి, ప్రతాపరెడ్డి, తోట రాములు, పాటి వెంకటరెడ్డి, రామాచారి, లింగయ్య, కుందూరు శ్రీనివాసరెడ్డి, పగడాల రామిరెడ్డి పాల్గొన్నారు.

భద్రాద్రిలో 'కోర్టు' సినిమా నటుడు సందడి

రోషన్‌కు జ్ఞాపిక అందిస్తున్న తమ్మళ్ల కుటుంబం

భద్రాచలం, ఏప్రిల్ 1: భద్రాచలంలో కోర్టు సినిమా నటుడు రోషన్ మంగళవారం సందడి చేశారు. స్వస్థలం భద్రాచలం కావడంతో తనకు అత్యంత ఆప్తులు, డ్యాన్స్‌లో ఓనమాలు నేర్పించిన కొరియోగ్రాఫర్ తమ్మళ్ల రాజేష్, తమ్మళ్ల కుటుంబాన్ని కలిసి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. రాజేష్ దంపతులు రోషన్‌ను సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

తాగునీటి ఎద్దడి నివారణపై సమీక్ష

సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 1: కొత్తగూడెం నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి నివారణపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్ గ్రిడ్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్యలపై తక్షణమే స్పందించాలని, పరిష్కరించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సుజాత, పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ డీఈ సాయి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శివయ్య, మున్సిపల్ డీఈ రవికుమార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

అర్ధరాత్రి గొడ్డలితో నరికి చంపిన దుండగులు
మానుకోట జిల్లా భజనతండా వద్ద ఘటన
ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ రాంనాథ్ కేకన్

పార్థసారథి(ఫైల్)

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 1 : సెలవులకు ఇంటికి వెళ్లి వస్తున్న ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. గుర్తుతెలియని దుండగులు అతడిని వెంబడిస్తూ వచ్చి గొడ్డలితో నరికి చంపారు. ఈ ఘటన మహబూబాబాద్ శివారు అయోధ్య గ్రామపంచాయతీ పరిధి భజన తండా వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకోగా.. మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లకు చెందిన తాటి పార్థసారథి(40)కి గత ఏడాది దంతాలపల్లి మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో హెల్త్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగం వచ్చింది. అప్పటి నుంచి దంతాలపల్లిలోనే కిరాయి ఇంట్లో ఒక్కడే ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నాడు. భార్యాపిల్లలు చర్లలో ఉంటుండగా, రెండు రోజులు పండుగ సెలవులు రావడంతో ఇంటికి వెళ్లాడు. తిరిగి సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు అతడిని వెంబడిస్తూ వచ్చి భజనతండా వద్ద గొడ్డలితో తలపై నరికి హత్య చేసి రోడ్డు పక్కనున్న మిర్చి తోటలో పడేశారు. విషయం తెలిసిన మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. మృతుడి ద్విచక్ర వాహనం, తలపై గాయాలను ఎస్పీ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి డీఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో సీఐలు సర్వయ్య, రవికుమార్, ఎస్సైలు దీపికారెడ్డి, మురళీధర్, సతీశ్ విచారణ ప్రారంభించారు. మృతుడి కాల్ డేటాను పరిశీలిస్తున్నామని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేస్తామని డీఎస్పీ తెలిపారు. కాగా, తన తమ్ముడి మృతిపై అనుమానాలున్నాయని అతడి అక్క హేమ ఆరోపించారు. పాఠశాల సిబ్బంది ద్వారా హత్యకు గురైన విషయం తెలుసుకున్న ఆమె ఘటనా స్థలికి చేరుకొని భోరున విలపించింది. గతంలో భద్రాచలంలో ఉన్న సమయంలో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగగా కొంతమంది దాడి చేసేందుకు వెంబడించారని, మళ్లీ ఇప్పుడు హత్య చేశారని అన్నారు. తెలిసిన వ్యక్తులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని, నిందితులను అరెస్ట్ చేసి తన తమ్ముడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

సింగరేణి సీఎండీ పర్యటన

వీకే ఓసీ పనులను ప్రారంభిస్తున్న సీఎండీ బలరాం

రామవరం, ఏప్రిల్ 1: సింగరేణి సింగరేణి బలరాం మంగళవారం కొత్తగూడెం ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. ఆయనను ఏరియా జీఎం శాలెంరాజు సాదరంగా స్వాగతించారు. డైరెక్టర్లు ఎల్‌వీ సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లుతో కలిసి వీకే ఓసీ ప్రాజెక్టుపై అధికారులతో సీఎండీ సమీక్షించారు. జీఎంలు సూర్యనారాయణ, చింతల శ్రీనివాస్, సాయిబాబా, సైదులు, రాధాకృష్ణ, తిరుమలరావు, రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎండీతో ఎమ్మెల్యే భేటీ

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 1: సింగరేణి ప్రధాన కార్యాలయంతో సీఎండీ బలరాంతో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంగళవారం భేటీ అయ్యారు. కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని కోరారు. ప్రస్తుత–మాజీ కార్మికులతోపాటు కోల్ బెల్ట్ ప్రాంతాల సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదనలను లేఖల రూపంలో అందించారు.

హెచ్‌సీయూ భూముల అమ్మకాలపై నిరసన

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్‌సాయి

అశ్వాపురం, ఏప్రిల్ 1: విద్యార్థి సంఘాల అణిచివేత సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్‌సాయి అన్నారు. హెచ్‌సీయూలో విద్యార్థులపై కఠినంగా వ్యవహరించిన పోలీసుల తీరును ఆయన ఖండించారు. రాష్ట్రంలో పోలీసుల అరాచకత్వం, దమనకాండ విచ్చలవిడిగా పెరిగిపోయిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ప్రభుత్వ విధానాలను నిరసించే ప్రతిగొంతుకను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నొక్కాలని చూస్తుందన్నారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని, లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగేంద్రబాబు, రాజు, ఆదిత్య ప్రసాద్, రాము, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులు

బియ్యం, నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

పర్ణశాల, ఏప్రిల్ 1: సామాజిక సేవలో మేము సైతం అంటూ చర్ల మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 2002–04 సంవత్సరంలో ఇంటర్ చదివిన విద్యార్థులు ముందుకొచ్చారు. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పంచాయతీ పిరాయిగూడెం గ్రామంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు తమవంతు సాయంగా నిత్యావసరాలు అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆకుల లక్ష్మీపతిరావు, వాగే ఖాదర్‌బాబా, తెల్లం హరికృష్ణ, ముక్కెర శ్రీనివాస్, కారం నవీన్, గోసుల నాగేశ్వరావులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 1: రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంగళవారం పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్‌లో ప్రారంభించారు.

దమ్మపేట, ఏప్రిల్ 1: మండలంలోని గండుగులపల్లిలో సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం ప్రారంభించారు. వివిధ అభివృద్ధి పనులను కూడా ప్రారంభించారు.

ఇల్లెందు, ఏప్రిల్ 1: స్థానిక రెండవ వార్డులోని సత్యానారయణపురం షాప్ నంబర్–45లో మంగళవారం సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 1: స్థానిక రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పథకాన్ని డీటీ జగదీశ్వరి ప్రారంభించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 1: మండలవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

భద్రాచలం, ఏప్రిల్ 1: భద్రాచలంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంగళవారం జీసీసీ సూపర్‌మార్కెట్లో ఉన్న చౌక దుకాణం వద్ద సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు.

మణుగూరు టౌన్, ఏప్రిల్ 1: ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. మండలంలోని సమితి సింగారం పంచాయతీలో ఉన్న 9వ నంబర్ రేషన్ షాపులో సన్నబియ్యం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

చిన్నారిని బలిగొన్న పాము

సాయికుమార్

ములకలపల్లి, ఏప్రిల్ 1: ఓ చిన్నారిని పాము బలిగొంది. మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన అపరాల వ్యాపారి బొల్లిపల్లి సురేష్–హేమ దంపతుల కుమారుడు సాయికుమార్(11), సోమవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో తమ దుకాణంలోనే తన అక్కాచెల్లెళ్లతో ఆడుకుంటుండగా ఏదో కరిచింది. అతడు తన తల్లిదండ్రులకు చెప్పాడు. ఎలుక కరిచిందేమోనని వారు భావించి, స్థానిక ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. ఆ వైద్యుడు ప్రథమ చికిత్స చేశాడు. కానీ, బాబు పరిస్థితి మెరుగు పడకపోగా విషమించడంతో కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తల్లిదండ్రులు తీసుకెళ్లారు. ఆ బాలుడు అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడు. పాము కాటుతో మృతిచెందినట్లుగా వైద్యులు తెలిపారు. ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు.

మార్చిలో 61 శాతం బొగ్గు ఉత్పత్తి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 1: సింగరేణి ఇల్లెందు ఏరియాలో గత నెల మార్చికి 61 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం కృష్ణయ్య తెలిపారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మార్చికి నిర్దేశిత ఉత్పత్తి 5.45 లక్షల టన్నులకుగాను 3.33 లక్షల టన్నులు (61 శాతం) సాధించినట్లు చెప్పారు. 1.74 లక్షల టన్నులను రైల్వే ద్వారా, 0.75 లక్షల టన్నులను రోడ్డు ద్వారా, 1.10 లక్షల టన్నులను ఆర్‌సీహెచ్‌పీ ద్వారా రవాణా చేసినట్లు వివరించారు. మొత్తంగా 3.58 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేసినట్లు చెప్పారు. మార్చిలో 45 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు. ఇల్లెందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 42.75 లక్షల టన్నులకు మించి (104 శాతం) సాధించి, అన్ని ఏరియాలకంటే ప్రథమ స్థానంలో నిలిచినట్లు వివరించారు. ఈ విజయానికి కారకులైన సూపర్‌వైజర్లను, అధికారులను, ఉద్యోగులను అభినందించారు.

నవభారత్ ప్రిన్సిపాల్‌కు సన్మానం

సన్మానం అందుకున్న ప్రిన్సిపాల్

పాల్వంచ, ఏప్రిల్ 1: స్థానిక నవభారత్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంవీఎస్ రెడ్డి ఉద్యోగ విరమణ చేశారు. ఆయనను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తదితరులు మంగళవారం సన్మానించారు. స్థానిక ప్రముఖులు శంకర్, అంబేద్కర్ పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 1: ఎండలు మండుతున్న నేపథ్యంలో సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే–5 ఓసీ, కోయగూడెం ఓసీ ఉద్యోగులకు మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను గని మేనేజర్ పులి పూర్ణచందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్ పంపిణీ చేశారు. అధికారులు చిన్నయ్య, శివప్రసాద్, సుధాకర్, బ్రహ్మం, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రామవరం, ఏప్రిల్ 1: సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్‌సీహెచ్‌పీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను ఏరియా జీఎం శాలెంరాజు మంగళవారం పంపిణీ చేశారు. ఇది 75 రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. అధికారులు కరీముల్లా, అజ్మీరా శ్రీనివాస్, కార్మిక నాయకులు గట్టయ్య, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'నేతాజీ' ఆధ్వర్యంలో అలయ్ బలయ్

పాల్వంచ, ఏప్రిల్ 1: రంజాన్ సందర్భంగా స్థానిక వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో మంగళారం అలయ్ బలయ్ కార్యక్రమాన్ని అధ్యక్షుడు ఎస్‌జేకే అహ్మద్ నిర్వహించారు. ఇటీవల స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన మెండు రాజమల్లును సన్మానించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రషీద్, బాధ్యులు అక్బర్, నుమాన్, వేలాద్రి, కొప్పుల సీతారాములు, రౌతు చిమ్మి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇల్లెందు, ఏప్రిల్ 1: స్థానిక జగదాంబ సెంటర్‌లో మంగళవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. మహాసభ, క్లబ్ బాధ్యులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను, పల్లెర్ల చంద్రశేఖర్, చందా భద్రం, సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు వైద్య శిబిరం

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 1: భవన నిర్మాణ కార్మికులకు మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం రైతు బజార్ పక్కనున్న ఆల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో కార్మిక శాఖ అధికారులు నిర్వహించారు. అక్బర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిమిత వైద్య సేవలే అందించాలి

అశ్వారావుపేట, ఏప్రిల్ 1: గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిమిత వైద్య సేవలు మాత్రమే అందించాలని ఆర్ఎంపీ, పీఎంపీ, పారా మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్యవరపు జగదీష్ కోరారు. అసోసియేషన్ మండల స్థాయి సమావేశం మంగళవారం స్థానిక పామాయిల్ తోటలో జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక చికిత్సకు మాత్రమే గ్రామీణ వైద్యులు పరిమితం కావాలన్నారు.

ట్రాక్టర్లు, జేసీబీలు సీజ్

దమ్మపేట, ఏప్రిల్ 1: మండలంలోని పార్కలగండి గ్రామ శివారులో చెరువు నుంచి అక్రమంగా మట్టి తోలకాలు జరుపుతున్న మూడు ట్రాక్టర్లు, ఒక జేసీబీని రెవెన్యూ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకుని రెవెన్యూ కార్యాలయానికి తరలించారు.

మద్దిరాల తండా గుట్టపై మంటలు

టేకులపల్లి, ఏప్రిల్ 1: మండలంలోని బద్దుతండా పంచాయతీ మద్దిరాల తండా గుట్టపై మంగళవారం సాయంత్రం మంటలు లేచాయి. పచ్చని చెట్లు కాలిపోయాయి.

దంపతులపై టీచర్ దాడి

పాల్వంచ, ఏప్రిల్ 1: దంపతులపై దాడికి దిగిన ఉపాధ్యాయుడిపై కేసు నమోదైంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు.. మండలంలోని ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీలత–కిషన్ దంపతులపై అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కిషోర్ గత నెల 31న దాడి చేశారు. పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని, తమను చంపేందుకు కిషోర్ యత్నించాడని, గాయపరిచాడని బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో రూరల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్ట్

టేకులపల్లి, ఏప్రిల్ 1: స్థానిక కేసీఆర్ కాలనీ సమీపాన పంట చేల మధ్యలో చిత్తు బొత్తు పందాలాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, టేకులపల్లి పోలీసులు మంగళవార సంయుక్తంగా దాడి చేశారు. 14 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి కారు, తొమ్మిది మోటర్ సైకిళ్లు, రూ.60వేలు స్వాధీనపర్చుకున్నారు. కేసును ఎస్సై సురేష్ దర్యాప్తు చేస్తున్నారు.